ప్రజాశక్తి

శనివారం 20 జనవరి 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

వరికెపూడిశెల పనులెప్పుడు?



గతేడాది నవంబర్ 15న వరికపూడిశెలకు శంకుస్థాపన చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి తదితరులు

- సిఎం శంకుస్థాపన చేసి 60 రోజులు దాటినా ప్రారంభం కాని పనులు
- మరో 40 రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని ప్రచారం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం జగన్ శంకుస్థాపన చేసి రెండు నెలలు దాటిన ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మెగా ఇంజినీరింగ్ కంపెనీకి టెండర్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 40 రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని ప్రచారం జరుగుతుండగా ఇంతవరకు పనులు ప్రారంభం కాకపోవడం తో ఈ పనులు ఇప్పట్లో జరగవనే వాదన ఉంది.

ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం వైల్డ్ లైఫ్ అనుమతులు మంజూరు చేసి దాదాపు ఆరు నెలలు అవుతున్నా పనులు ప్రారంభానికి నిధుల కేటాయించలేదని తెలిసింది. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం అనుమతి కోసం చాలా కాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూసింది. మొత్తం 47.82 ఎకరాల అటవీ భూమి తరలింపునకు అనుమతులు మంజూరు చేశారు. పల్నాటి ప్రాంత వాసుల 7 దశాబ్దాల కల, అతిపెద్ద నీటి ప్రాజెక్టు వరికెపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక ఘట్టం అయిన వైల్డ్‌లైఫ్ (వన్య ప్రాణుల) అనుమతులకు క్లియరెన్స్‌లను కేంద్రం ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి.. క్లియరెన్స్‌లు పొందటానికి రాష్ట్రం ప్రభుత్వం నుండి పంపిన నివేదికలను కేంద్రం పరిశీలించి,

▶ 2లో

వార్త మెయిన్‌లో



కోల్డ్ స్టోరేజీ నుండి వస్తున్న పొగ, ప్రత్యేక రక్షణ పరికరాలతో విధుల్లో అగ్ని మాపక సిబ్బంది

కోల్డ్ స్టోరేజీలో భారీ అగ్ని ప్రమాదం

మంటల్లో రూ.70 కోట్ల పసుపు - దుగ్గిరాలలో ఘటన

మోకాళ్లపై ఉపాధ్యాయుల నిరసన

8 లో

4,5 లో





మంగళగిరిలో ఆందోళన, పిడుగురాళ్లలో అరెస్టయిన అంగన్వాడీలు

నోటీసులకు సమాధానంగా లేఖలు



నరసరావుపేటలో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్

3 లో

వేమన పద్యం.. ప్రజాసాహిత్యం..



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెండ్యాల మహేష్

సిఐటియు నాయకుడిపై పోలీసుల దాడి

అంగన్వాడీలను అధికారులు బెదిరిస్తుండగా ప్రశ్నించినందుకు నిర్వాకం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు పూనుకున్న అధికారులు... విధుల్లో చేరాలని అంగన్వాడీలను బెదిరించడమే కాగా ప్రశ్నించిన సిఐటియు నాయకుడు ఆస్పత్రి పాలయ్యేలా అధికారులు, పోలీసులు జులం ప్రదర్శించారు. వివరాల ప్రకారం.. పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజక్టు కార్యాలయం వద్దకు శుక్రవారం రాత్రి ఏడు గంటల తర్వాత అంగన్వాడీలను అధికారులు పిలిపించారు. వారిని బెదిరించే ధోరణిలో మాట్లాడి తాము విధుల్లో చేరతామంటూ బలవంతంగా

▶ 2లో

భూములన్నీ కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే కొత్త చట్టం

సదుస్సలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాష్ట్రంలో భూములన్నీ సులభతరంగా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూ హక్కుల చట్టం 2023 తెచ్చిందని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య అన్నారు. స్థానిక పుతుంబాక భవన్‌లో సీనియర్ డిఫెన్స్ న్యాయవాది బత్తిన శ్రీనివాసబాబు ఆధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సదస్సులో చలమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నీతి అయోగ్ చట్టం చిత్తుగా తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం దాన్ని చట్టం చేసి అమలు చేస్తోందన్నారు. ఈ చట్టం పై శాసనసభలో చర్చ లేకుండా ఆమోదించారని, ఇది సరైనది కాదని అన్నారు. దీని వలన రాజకీయ నాయకులు అధికార పార్టీ నాయకులు అధికారుల చేతుల్లో భూమి అధికారాన్ని నిర్ణయించే హక్కు పెట్టడమేనని, పేద రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. దీనిలో క్రింది స్థాయి కోర్టులలో కూడా విచారణ జరగాలని, లేకపోతే డబ్బులు ఉన్న వారి మాట కొనసాగుతుంది తప్ప

▶ 2లో



సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య

ఈ నెలాఖరు నుండి కందుల కొనుగోలు : జెసి

ఉపాధి శిక్షణ శాఖ వెబ్‌పోర్టల్ ప్రారంభం

2 లో

రేపు లెనిన్ వర్ధంతి సభలు : సిపిఎం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శ్రామిక వర్గ విప్లవ నేత, 20వ శతాబ్దపు గొప్ప మార్క్సిస్ట్ మేధావి విఐ లెనిన్ శత వర్ధంతి సభలను సిపిఎం అన్ని గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. లెనిన్ తన 54 ఏళ్ల జీవితకాలంలో ప్రపంచ కార్మిక విప్లవ ప్రగతిపై చెరగని ముద్ర వేశారని, మార్క్సిజం అనే సృజనాత్మక శాస్త్ర సారాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుని సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది రష్యన్ విప్లవాన్ని విజయపథం వైపు నడిపారని పేర్కొన్నారు. లెనిన్ జీవిత చరిత్రను యువత తెలుసుకొని తమ ఆలోచన విధానంలో మార్పుకోసం ప్రయత్నం చేయాలని కోరారు.

భూములన్నీ కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే కొత్త చట్టం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు పేదల మాటలు విని వారికి న్యాయం చేసే పరిస్థితి ఉండదని చెప్పారు. పెత్తందారులు భూ యజమానుల దగ్గర ఉన్న భూమిని లాక్కునేందుకు ఇది ఒక చట్టబద్ధత రూపమని విమర్శించారు. ఈ చట్టంలో అసైన్మెంట్ భూములను కూడా అమ్ముకోవచ్చని ఉన్నదని, దీనివలన పేదల చేతుల్లో ఉన్న 26 లక్షల ఎకరాల అసైన్మెంట్ భూములు ప్రభుత్వ భూములు కార్పొరేట్ శక్తులు లాక్కునేందుకు ఈ చట్టం మరింత సులభతరంగా ఉపయోగపడుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నీటి చట్టంలోనే భారీ పరిశ్రమలకు, ప్రాజెక్టులకు భూములు తీసుకునేందుకు అడ్డంకులు లేకుండా ఉండేందుకే ఈ చట్టం తీసుకువచ్చామని చెప్పారని, అందుకు ప్రతిరూపమే భూ హక్కుల చట్టం 2023 అని అన్నారు. ఈ చట్టాన్ని తిప్పికొట్టేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. బత్తిన శ్రీనివాసబాబు మాట్లాడుతూ ఈ భూ హక్కుల చట్టం రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తుందని, ప్రజాస్వామ్య హక్కులను భంగం కలిగిస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్ మాట్లాడుతూ ఈ చట్టం పై కనీసం చర్చజరగకుండ మన రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకురావడం అప్రజాస్వామికం అన్నారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయకుమార్ మాట్లాడుతూ ఈ చట్టం వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కోసం ప్రచారం చేయాలని అన్నారు. సిపిఎం (ఎంఎల్) పార్టీ నాయకులు పాటిబండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ పాలక వర్గాలు బడా పెట్టుబడి దారీ వర్గాలకు ఉపయోగ పడే విధానాలు అమలు చేయడం వల్లనే ఇటువంటి చట్టాలు వస్తున్నాయని అన్నారు. ఈ చట్టం పట్ల ప్రజల అవగాహన కోసం త్వరలో భారీ సదస్సు నిర్వహిస్తామని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ చెప్పారు. సదస్సులో సిహెచ్.రాజు, జి.రాజు పాల్గొన్నారు.

సిఐటియు నాయకుడిపై పోలీసుల దాడి

(మొదటి పేజీ తరువాయి)

సంతకాలు సేకరిస్తున్నారు. ఇది తెలిసిన సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అక్కడికి చేరుకుని అధికారులను నిలదీశారు. కార్యాలయం పని వేళలు కాని సమయంలో అంగన్వాడీలను ఎందుకు పిలిపించారని, బెదిరించి సంతకాలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో కార్యాలయ అధికారులు పట్టణ పోలీసులుకు సమాచారం ఇవ్వడంతో వారొచ్చి మహేష్‌పై దాడికి పాల్పడ్డారు. కాళ్లతో తన్నుకుంటూ, పిడిగుద్దులు గుద్దుతూ జీపులో ఎక్కించారు. స్టేషన్‌లో కొంతసేపు ఉంచి వ్యక్తిగత పూసికత్తుపై విడుదల చేశారు. స్టేషన్ నుండి బయటకు వచ్చిన మహేష్ అప్పటికే పోలీసుల దాడి వల్ల నీరసించి సొమ్మసిల్లి పడిపోయాడు. ఆయన్ను తోటి కార్యాకర్తలు సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు జి.బాలకృష్ణ, టి.రాము, జి.రజిని, కె.శివదుర్గారావు ఆస్పత్రిలోని మహేష్‌ను పరామర్శించారు. పోలీసుల దాడిని, అధికారుల తీరును సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ తీవ్రంగా ఖండించారు.

వరికెపూడిశెల పనులెప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ క్లియరెన్స్ నుండి అనుమతులు వచ్చినా ఇంతవరకు మొదటి దశ పనులు ప్రారంభం కాలేదు. సీఎం జగన్ గత నవంబర్ 15 న మాచర్లలో శంకుస్థాపన చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రులు వైఎస్సార్, చంద్రబాబు నాయుడు వేర్వేరుగా రెండు సార్లు శంకుస్థాపన చేశారు. మంత్రిగా ఉన్న సమయంలో 2019లో ఎన్నికల ముందు నారా లోకేష్ కూడా మరో సారి శంఖుస్థాపన చేశారు. ఇప్పటి వరకూ ప్రాజెక్ట్‌కు అందరూ శంఖుస్థాపన చేశారని మేము పనులు పూర్తి చెందుకి శంకుస్థాపన చేస్తున్నట్లు సీఎం జగన్ గత నవంబర్ 15 న మాచర్ల సభలో ప్రకటించారు. కానీ 60 రోజులు దాటినా ఇంత వరకూ పనుల గురించి పట్టించుకునే వారే లేరు. అధికారులు కూడా ఇంత వరకు ఒక్కసారి కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించలేదు.

ఈ నెలాఖరు నుండి కందుల కొనుగోలు : జెసి



పిడుగురాళ్లలో కందిపప్పు మిల్లు ను సందర్శించిన జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో 43,250 ఎకరాల్లో రైతులు సాగు చేసిన కంది పంట ద్వారా 25 వేల మెట్రిక్ టన్నుల కందులను కొనుగోలు లక్ష్యం నిర్దేశించామని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ తెలిపారు. జిల్లా పరిధిలోని డాల్ మిల్లులను జెసి శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో మిల్లు యజమానులతో సమావేశమయ్యారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌కు అనుసంధానించబడిన జిడిఎల్ఎమ్స్ ఏజెన్సీ ద్వారా కందులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం ఈ నెల చివరి వారం నుండి కంది పంట నూర్పిడి మొదలవుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన కందులను బఫర్ గోదాముల్లో నిల్వ ఉంచుతామని, అనంతరం సివిల్ సప్లైస్ కేంద్ర కార్యాలయం సూచనల మేరకు కందిపప్పు మిల్లులకు తరలిస్తామని తెలిపారు. డాల్ మిల్లుల యజమానులు సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు తగిన మొత్తంలో బ్యాంక్ షురిటి సమర్పించాలన్నారు. జిల్లాలోని డాల్ మిల్లర్స్ యజమానులు అందరూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కందిపప్పు సరఫరాకు సహకరించాలని కోరారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎస్.పద్మశ్రీ, శాఖ జిల్లా మేనేజర్ జి.వరలక్ష్మి, డాల్ మిల్లర్లు పాల్గొన్నారు.

కులగణన పకడ్బందీగా చేపట్టాలి : కమిషనర్



ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనను పొరపాట్లు లేకుండా పగడ్బందీగా ఈ నెల 28నాటికి పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి వార్డు సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులను ఆదేశించారు. గుంటూరు నగరంలో శుక్రవారం నుండి ప్రారంభమైన కుల గణనపై కమిషనర్ సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్టంలో కుల గణన చేపట్టాలని ఈ నెల 19 నుండి 28 వరకు షెడ్యూల్ ఇచ్చిందని, అందుకు తగిన విధంగా గుంటూరు నగరంలో కూడా కుల గణన నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయడానికి సచివాలయం వారిగా కార్యాచరణ సిద్ధం చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు. వాలంటీర్లు అందరూ సర్వేలో విధిగా పాల్గొనాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సర్వేలో సేకరించిన ప్రజల సమాచారం గోప్యంగా ఉంచాలన్నారు. ప్రస్తుతం సర్వే జరిగే కాలంలో ఎవరైనా ప్రజలు అందుబాటులో లేకుంటే వారు 28 తర్వాత తమ వార్డ్ సచివాలయంలో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. తమ ఇంటి వద్దకు వచ్చే వాలంటీర్లకు ప్రజలు తగిన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.

కెరీర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు భవిష్యత్ ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ఉన్నత విద్యావిభాగం, మెల్‌బోర్న్ యూనివర్సిటీ సంయుక్తంగా చేపట్టిన కెరీర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లాలోని ఎంపిక చేసిన 20 పాఠశాలలు, 1 ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజిలోని 86 మంది ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు శుక్రవారం స్థానిక గోరంట్లలోని నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో శిక్షణిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య కౌన్సిల్ ఛైర్మన్ హేమచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒత్తిడి లేని విద్యాభ్యాసం అందించి, భవిష్యత్ అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు సెక్రెటరీ ప్రొఫెసర్ దేవకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, విద్యార్థులు మంచి కెరీర్ ఎంచుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. కన్సల్టెంట్ రాక్వెల్ షార్ప్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా లభిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష స్టేట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బి.విజయభాస్కర్, డిఇఒ పి.శైలజ, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి పాల్గొన్నారు.



వెబ్ పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభిస్తున్న కలెక్టర్

ఉపాధి శిక్షణ శాఖ వెబ్‌పోర్టల్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధి, శిక్షణశాఖ నూతనంగా రూపొందించిన ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ వెబ్‌పోర్టల్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు పెంచే దిశగా ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాల సమాచారం తెలుసుకుని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ వెబ్ పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. నిరుద్యోగ అభ్యర్థులకు ఆన్లైన్లో సేవలు, ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు అర్హతలు నమోదు సులభతరం చేసే విధంగా ఉపాధి మరియు శిక్షణ శాఖ వెబ్సైట్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం, మోడల్ కెరీర్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మొబైల్ ద్వారా కూడా అభ్యర్థులు తాము ఉన్న చోట నుంచే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ సులభంగా పొందవచ్చుని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

జిల్లా ఉపాధి అధికారి కె.రఘు మాట్లాడుతూ ఇంజినీరింగ్, ఎంబీఏ, డిగ్రీ కోర్సులు సహా ఐటీ, టెక్నికల్ రంగాలకు యువత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో వారి అవసరాలకు పెద్దపీట వేస్తూ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ వెబ్ పోర్టల్‌ను ప్రభుత్వం రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగమేదైనా దానికి సంబంధించిన సమాచారం అధికారికంగా తెలుసుకుని, దరఖాస్తు చేసుకునేందుకు అనువుగా ఈ పోర్టల్‌ను తీర్చిదిద్దినట్లు చెప్పారు. employment. ap.gov.in వెబ్‌సైట్‌లో ఆధార్ ఫోన్ నంబర్ ద్వారా లాగిన్ అయి విద్యార్హతల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయగానే మొబైల్‌కు సంక్షిప్త సందేశం వస్తుందని, అభ్యర్థుల వివరాలు జిల్లాస్థాయి అధికారికి చేరి, వారి ఆమోదంతో ఎంప్లాయ్మెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్ తెలియజేస్తారన్నారు. రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు అర్హతలు నమోదు సులభంగా పోర్టల్ ద్వారా చేసుకోవచ్చన్నారు. గతంలో జిల్లా ఉపాధి కార్యాలయంలో ఎంప్లాయి మెంట్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్న అభ్యర్థులు పాత ఎంప్లాయి మెంట్ కార్డు నంబరుతో వివరాలను సరి చూసుకుని కొత్త ఎంప్లాయి మెంట్ కార్డును పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి కె. రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసశర్మ, యంగ్ ప్రోఫెషనల్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

దళితులకు న్యాయం చేయని జగన్: టిడిపి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో దళితులపై దమనకాండ సాగిస్తూ, ప్రజలను మభ్యపెట్టే విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత జగన్ రెడ్డికి లేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గుంటూరు లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రవీంద్ర (నానీ) ఆధ్వర్యంలో దళితులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. తొలుత దళితులపై జరిగిన దాడులను వివరించేలా ఏర్పాటు చేసిన ఫ్లెక్స్, ప్ల కార్డులు చేతబూని ప్రదర్శనగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో దళితులపై 6వేలకు పైగా దాడులు, 188 మంది దళితులను హత్య చేశారని అన్నారు. దళితులకు రాజ్యాంగ బద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని, ఎస్సి ్స కార్పొరేషన్ ను రద్దు చేసిన జగన్, ఏ మొఖం పెట్టుకొని అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా రాజధాని అమరావతి నడి బొడ్డున అంబేద్కర్ స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని చంద్రబాబు భావిస్తే, అక్కడే ఏర్పాటు చేస్తే చంద్రబాబుకు పేరువస్తుందని భావించి, దానిని విజయవాడకు తరలించిన జగన్ ప్రజా పాలకుడు ఎలా అవుతారని అన్నారు. అంబెడ్కర్ విగ్రహ ఏర్పాటులో అవినీతి జరిగిందని బలంగా ఆరోపణలు విని పిస్తున్నాయని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దీని పై విచారణ జరిపిస్తామని, చివరికి అంబేద్కర్ పేరు చెప్పుకొని కూడా వందల కోట్లు దోచుకు తిన్నారని ఆరోపించారు. జగన్ దోపిడీ ఆలోచనలు ఎలా ఉంటాయో ప్రజలే వూహించుకోవాలన్నారు. గత ఐదేళ్లుగా జైలులో ఉన్న జగన్‌పై దాడి కేసులో నిందితుడు శ్రీను విషయంలో జగన్ కోర్టుకు వచ్చి తన వాంగ్మూలం ఇస్తే బెయిల్ ఇస్తామని కోర్టు చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఐదేళ్లుగా జగన్‌కు తీరిక కూడా లేకపోవటం వెనుక కుట్రకోణం దాగి ఉందని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ జైల్లో నిరాహారదీక్ష చేస్తున్న శ్రీనుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు డి.యాకోబు, మైనారిటీ క్రిస్టియన్ పార్లమెంట్ అధ్యక్షుడు కె.అనిల్ కుమార్, సుధీర్, మన్నయ్య, ధర్మ తేజ, గాడిదపాటి కోటేశ్వరావు,ఇన్నిముక్కల సిద్దార్ధ,ఈరెంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, సుఖవాసి శ్రీనివాసరావు, రావిపాటి సాయి కష్ణ, నిమ్మల శేషయ్య, కసుకుర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



వేమన పద్యం.. ప్రజాసాహిత్యం..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శ్రీనాథ సాహితీ పరిషత్ దశమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా కవి వేమన జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా నేటి సమాజానికి ప్రజాకవి వేమన సాహిత్యం అవసరమా? అనే అంశంపై చర్చా కార్యక్రమాన్ని పరిషత్ కార్యదర్శి స్వర్ణ చిన్నరామిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఏపి అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సమావేశానికి రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ రెడ్డి మస్తాన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ చర్చా కార్యక్రమంలో పలువురు పాల్గొని


ఎఎన్‌యులో

వేమన సాహిత్యం ప్రజలకు ఎంతవరకు అవసర అనే విషయంపై వారి అభిప్రాయాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, నైతిక ఆధునిక, సమన్యాయ దృక్పథం కలిగిన మహా వ్యక్తి వేమన అని, తన ఉద్దేశాన్ని లక్ష్యాన్ని ప్రజలకు నేరుగా అందజేయడం కోసం శతక సాహితీ ప్రక్రియను ఎంచుకున్నారని తెలిపారు. ప్రతి ప్రాంతంలో ప్రతి వ్యక్తికి తెలిసిన ప్రజాసాహిత్యం వేమన పద్యాలని, మన జీవన విధానంలో కలిసి పోయాయని విపులీకరించారు. పాఠశాల విద్యా స్థాయిలో వేమన పద్యాలను తప్పనిసరిగా అధ్యయనం చేయాలని విద్యార్థులకు సూచించారు. గత పదేళ్లుగా తెలుగు భాషకు, సాహిత్యానికి శ్రీనాథ సాహితి పరిషత్ చేస్తున్న కషిని అభినందించారు. డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేమన పద్యం లోని అంతరాత్మను అంతరార్థాన్ని పద్యం మకుటంలో గల గూడార్థాన్ని వివరించారు. నరసరావుపేట కవులకు సాహితీకారులకు పట్టుకొమ్మని తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి భాషా సంఘం చేస్తున్న కృషిని వివరించారు. శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో నరసరావుపేట లో ప్రముఖంగా వేమన సాహిత్యాన్ని పద్యాలను తమ సొంత బాణీ తో ఆలపిస్తూ 30 ఏళ్లుగా ప్రచారం చేస్తున్న వేమన మహేష్‌ను ఈ సందర్భంగా కలెక్టర్,అధికార భాషా సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. వేమన మహేష్ మాట్లాడుతూ వేమన సాహిత్యాన్ని బెంగళూరు ,మద్రాసు ప్రాంతాలలో పర్యటించి అనేక సమావేశాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేశానని, క్యాసెట్లు, సీడీల రూపంలో ప్రజలకు చేరువ చేసినట్లు వివరించారు. వేమన పద్యాలను ఆలపిస్తూ పద్యాలలోని అర్థాన్ని వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ సత్య శ్రీనివాస్ అయ్యంగర్, రత్నాకర్ రాము, పద్య కవి వెంకట్‌రెడ్డి, సమైక్య భారతీయ అధ్యక్షులు కన్నయ్య, బి.శివకుమారి పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి వేమన రచనలు

వ్యక్తిత్వ వికాసానికి, సమాజం పట్ల అవగాహనకు యోగి వేమన రచనలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ శివ శంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొండవీటి రెడ్డి రాజుల కాలంలో వేమారెడ్డి గా ఉన్న యోగి వేమన స్వీయ అనుభవం పొందిన అనుభవాలను పద్య రూపములో మలచి సమాజ చైతన్యానికి కషి చేశారన్నారు. శ్రీరంగం శ్రీనువాసరావు (శ్రీశ్రీ) సైతం పలు సందర్భాలలో తన ముగ్గురు గురువులలో తిక్కన, గురుజాడ అప్పారావులతో పాటు వేమన తమ గురువని చెప్పేవారన్నారు. ఈ సందర్భంగా పలువురి సిబ్బంది చేత వేమన పద్యాలు పాడించి అర్థాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.



వేమన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ తదితరులు

అంటరానితనంపై గళమెత్తిన మొదటి సంస్కర్త

ప్రజాశక్తి - ఎఎన్‌యు

యోగివేమన మొదటి సంఘసంస్కర్తగా నిలుస్తారనటంలో ఏమాత్రం సందేహం లేదని ఎఎన్‌యూ విసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో యోగివేమన జయంతిని పురస్కరించుకొని వీసీ చాంబర్లో యోగివేమన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసి యోగివేమన గొప్పతనాన్ని వివరించారు. రెక్టర్ ప్రొఫెసర్ పి. వరప్రసాద మూర్తి మాట్లాడుతూ వేమన తన పద్యాలతో సమాజంలో ఎన్నో రుగ్మతలపై స్పందించారన్నారు. మహోన్నతమైన కవిగా వేమన నిలుస్తారని పేర్కొన్నారు. విద్యావంతులకు, విద్యలేని నిరక్ష్యరాస్యులకు సైతం అర్థమయ్యే రీతిలో వేమన శతకాలు ఉన్నాయన్నారు. ప్రొఫెసర్ కృష్ణారావు మాట్లాడుతూ విశ్వదాభిరామ వినుర వేమ అనే పదంతో ప్రతి ఒక్కరి నోట ఆయన పద్యాలు వల్లించేలా వేమన రచనలు ఉన్నాయన్నారు. ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వేమన పద్యాల్లో లోతైన బోధనలు, సత్యం, సరళత, మనశ్శాంతితో కూడిన జీవితం వైపు నడిపిస్తూ జ్ఞానోదయాన్ని, స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి . సిద్ధయ్య, ఆర్ట్స్ కళా శాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్. స్వరూపారాణి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గంగాధరరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రమీల రాణి, తెలుగు విభాగం అధ్యాపకులు మాధవి,అతిథి అధ్యాపకులు డాక్టర్ పిల్లి వాసు, డాక్టర్ యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

పెద్దపులిని చంపిన కేసు.. అదుపులో మరో 12 మంది

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం పిచ్చయ్యబాయి తండా వద్ద గత నెలలో పెద్దపులిని చంపిన కేసులో తాజాగా శుక్రవారం రాత్రి మరో 12 మంది నిందితులను అటవీ శాఖాధికారులు అదుపులోకి తీసుకున్నారు. మాచర్ల అటవీశాఖాధికారి వెంకటరమణ మాట్లాడుతూ వీరిపై అనుమానంతో విచారణ కోసం తీసుకురావడం జరిగిందన్నారు చనిపోయింది పెద్దపులి అని ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్ వచ్చిందని చెప్పారు. ఈ కేసులో మొత్తం14 మందిని డాగ్ స్క్వాడ్ గుర్తించిందని, ఇద్దరిని ఇప్పటికే అరెస్ట్ చేశామన్నారు. పన్నెండు మందిని విచారణ తర్వాత అరెస్టు చూపుతామన్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్ 70/2015

బిట్వీన్ :
గుదె శ్రీనివాసరావు ... వాది
వర్సెస్
రుసుము కబ్బయ్య అండ్ అదర్స్... ప్రతివాదులు
టు,
1) డిఫెండెంట్ నెం.4 : చలువాది పద్మ, భర్త : ప్రసాద్, తండ్రి : రుసుం కబ్బయ్య, హిందువు, వయస్సు 50 సం॥లు, నివాసం గోరంట్ల గ్రామం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులు నెం.2 టు 4 వారలను 1వ ప్రతివాదికి వారసులుగా ఐ.ఎ. 122/2020 పిటీషన్ ద్వారా చేర్చియున్నారు. పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు నోటీసులు శ్రీ కోర్టువారి ద్వారా పంపగా, మీకు ముట్టనందున, మీకు ఈ పేపరు నోటీసు నిమిత్తమై, శ్రీ కోర్టువారు ది. 22-01-2024వ తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు వున్న తెలుపు కోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 22-01-2024

ఇట్లు
శ్రీ కె.యస్.ఆర్.ఆంజనేయులు,
బి.గోపిరాజు,
పిటీషనర్ తరఫు అడ్వకేట్,
నరసరావుపేట.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

స్కూల్ బస్సు ని ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలోని తిక్కిరెడ్డిపాలెం సమీపంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ప్రత్తిపాడు వైపు నుండి గుంటూరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనంపై బాపట్ల జిల్లా పర్చూరు మండలం నూతలపాడుకి చెందిన వెల్లటూరి వేణుబాబు (38), యెర్రం గణేష్ మణికంఠరెడ్డి వెళుతున్నారు. గుంటూరులోని వేణు బాబు అమ్మ అనారోగ్యంతో రమేశ్ హాస్పటల్‌లోని చికిత్స పొందుతోంది. ఆమె వద్దకు వారు వెళ్తుండగా తిక్కిరెడ్డిపాలెం మర్రి కోల్డ్ స్టోరేజ్ దగ్గరకు వచ్చేసరికి కారుని ఓవర్టేక్ చేయబోయి చోడవరంలోని శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్ చెందిన స్కూల్ బస్సుని ఢీ కొట్టింది. ఈ ఘటనలో వేణుబాబు



అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న గణేష్ మణికంఠ రెడ్డికి కాలు, చేయి విరిగాయి. అతనిని అంబులెన్స్ లో గుంటూరు జి జి హెచ్ కి తరలించారు. బస్సు డ్రైవర్ లో పరారీ ఉన్నాడు.

చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్



మండల పరిధిలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి జిజిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన వివరాలు. పోలీసుల కథనం ప్రకారం ఆ వ్యక్తి పెదకాని సచివాలయం-2లో జిఎంఎస్‌కెగా పని చేస్తున్నాడు. ఈ నెల 14న మండల పరిధిలోని తక్కెళ్ళపాడు జాతీయ రహదారి విజయవాడ నుండి చిలకలూరిపేట వైపు కొత్తగా నిర్మాణంలో ఉన్న లలిత హాస్పిటల్ సమీపంలో సుమారు 45 ఏళ్ల వయసుగల గుర్తు తెలియని వ్యకిన్తి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో అతనతికి తీవ్ర గాయాలయ్యాయి. గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న అతను శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

జారిపడ్డ మహిళ మృతి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మెట్లు ఎక్కుతూ జారిపడి గాయలపాలైన మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని ఈదులపాలెం కు చెందిన పొన్నాల విజయమ్మ (38) ఈ నెల 13వ తేదీన గ్రామం లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మెట్లు ఎక్కుతూ జారిపడింది. ఆమె తల వెనుక వైపున రక్తగాయం కావడంతో కాటూరి హాస్పిటల్‌లో చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని జిజి హెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం ఆమె మృతి చెందినట్లు కుమారుడు పొన్నాల ప్రకాష్ తెలిపారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ప్రత్తిపాడు ఎస్సై రవీంద్ర బాబు తెలిపారు.మృతురాలికి ఒక కొడుకు ఒక కుమార్తె ఉన్నారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	80,758
మిర్చి ఎగుమతి	90,534
మిర్చి నిల్వ	41,325

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 21,000
నెం.5	10,000 - 19,000
273	12,000 - 16,500
341	10,000 - 19,000
4884	11,500 - 16,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 20,500
బడిగి	9,000 - 19,000
దేవనూరు డీలక్స్	8,000 - 20,000
తాలుకాయలు	5,000 - 13,000
ఎసి	
341	14,000 - 15,200
తేజ	16,500 - 18,500
బడిగి	11,000 - 18,000
తాలుకాయలు	6,000 -12,500

డాక్యుమెంట్ పోయినది. నెం. 2073/2006

గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, పెనుమాక గ్రామ కాపురస్తులు డోర్ నెం. 1-15రు కాపురస్తులు షేక్ మస్తాన్ సాహెబ్ గారి కుమారుడు షేక్ సైదులు వారి ద్వారా సంజాయిషీ పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క క్లయింట్ అయిన షేక్ సైదులు ది.12-01-2024వ తేదీన స్వగ్రామం అయిన పెనుమాక గ్రామం ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి తాడేపల్లిలో గల మునిసిపల్ ఆఫీసునకు వచ్చి చూడగా నా క్లయింటు పొలం ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2073/2006 ది. 07-06-2006వ తేదీన శ్రీ ఎస్.ఆర్.ఓ. తాడికొండ కార్యాలయంలో రిజిష్టర్ కాబడినది. సదరాస్తి నా క్లయింట్‌నకు వారి యొక్క తల్లి షేక్ హుస్సేన్‌బీ గారి వద్ద నుంచి దఖలు దస్తావేజు ద్వారా సంక్రమించినది. సదరు డాక్యుమెంట్ కోసం ఎంత వెదికినను దొరకలేదు.

షెడ్యూలు:- గుంటూరుజిల్లా, తాడికొండ సబ్ డి. యిలాకా, తాడికొండ మండలం, కంతేరు గ్రామపంచాయతీ ఏరియాలో కంతేరు గ్రామం తాలూకు డి.నెం. 387 రు భూమి య.0-44 సెంట్లు శేరీ భూమికి హద్దులు :-
తూర్పు : వాసిరెడ్డి సాంబశివరావు హద్దు
దక్షిణం : కర్రి రవిపాల్ హద్దు
పడమర : షేక్ ఖాసిం వాలి హద్దు
ఉత్తరం : మల్లవరపు మారయ్య హద్దు
యీ హద్దుల మధ్య గల య.0-44 సెంట్లు శేరీ మెట్ట భూమి మాత్రమే.

కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రస్‌నకు తెలియపరచగలరు. అట్లు కాని పక్షంలో ఎవరికైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చట్టపరమైన చర్యలకు మీరే బాధ్యులు.

మంగళగిరి.
తేది:19-1-2024

బుల్లా చందు, బి.టెక్, బి.ఎల్.,
బుల్లా రమేష్‌బాబు, బి.ఎ., ఎల్ఎల్.బి.,
అడ్వకేట్ & నోటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
డోర్‌నెం. 5-517, రాజీవ్ సెంటర్, మంగళగిరి.
గుంటూరుజిల్లా. సెల్ : 93940 76578

అంగన్వాడీల అక్రమ అరెస్టు తగదు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడీలు సమస్యలు తమ పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం 39వ రోజు రాష్ట్ర కేంద్రంలో నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీలకు మద్దతుగా విజయవాడ వెళుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఉదయం 6 గంటలకు వారిని అరెస్టు చేసి మధ్యాహ్నం12 గంటల తర్వాత విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు హాజరై మాట్లాడుతూ పోలీస్ అరెస్టలతో, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, అక్రమ అరెస్టులు సమస్యకు పరిష్కారం కాదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పిడుగురాళ్లలో అధి కారులు, పోలీసులు నిర్బంధకాండ కొన సాగిస్తున్నారని విమర్శించారు. ఇది ఈ సమస్యకు పరిష్కారం అవుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగ న్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్క రించని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు . సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు అర్ధ రాత్రి వారి ఇళ్లపై దాడులు నిర్వహించి భయభ్రాంతులకు గురి చేసే విధంగా అరెస్టులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అరెస్టయిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు అంగన్వాడీ యూనియన్ నాయకులు డి.శాంతమని, శివరంజని, బాజిబి, పద్మ, రమాదేవి, ధనలక్ష్మి , కుమారి, అరుణ, జయ కుమారి, విజయరాణి, శివపార్వతి,మాధవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పోరాటం వృథా కాదని సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు అన్నారు. 39వ రోజు అంగన్వాడి సమ్మె కొనసాగింది. చట్టపరమైన సమ్మె చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని అన్నారు. చట్టప్రకారంగా సమాధాన పత్రాలు ఇచ్చినా కూడా సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పైన స్థానిక గ్రామల వైసిపి నాయకులతో ఫోన్లు చేయించి బెదిరింపు చర్యలకు పాల్పడు తూ కుటుంబాల్లో గొడవలు సృష్టించటం సబబు కాదని అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ శాంతియుతంగా వాళ్ళ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే బెదిరింపులకు పాల్పడట మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.



పిడుగురాళ్లలో సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు



అమరావతిలో

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండలో అంగన్వాడీల సమ్మె కొనసాగుతోంది. విజయవాడలో జరిగే నిరవధిక నిరాహార దీక్షకు వినుకొండ నుండి అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తరలి వెళ్లారు. కొందరు అంగన్వాడి మహిళలు సమ్మె శిబిరానికి చేరుకొని సిఐటియు పట్టణ కార్యదర్శి అంగలకుదురు ఆంజనేయులు ఆధ్వర్యంలో 39వ రోజు సమ్మెను కొనసాగించారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



కనపర్రులో గడప గడపకూ డెంగీ

- నెల రోజులుగా గ్రామంలో విషజ్వరాలు
- ఇంటికి ఇద్దరు ముగ్గురికి అనారోగ్యం
- అయినా పారిశుధ్య నిర్వహణ కరవు
- వైద్యశాఖాధికారులు పట్టించుకోవట్లేదంటున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని కనపర్రులో గడప గడపకు డెంగీ కారణంగా గ్రామస్తులు బిక్కుబిక్కుమంటున్నారు. గ్రామంలో గత నెల రోజులుగా ప్రతి ఇంట్లో విష జ్వరాలు , డెంగీ జ్వరాలతో మంచాన పడుతున్నారు. ప్రతి ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురు జ్వరాలతో బాధపడుతున్నారు గ్రామం మొత్తం విషజ్వరాల బారిన పడ్డా వైద్యులు,ఆరోగ్య సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభుత్వం అట్టహాసంగా విలేజ్ క్లినిక్ల పేరుతో ప్రచారం చేసుకోవడమే తప్ప సరైన వైద్యం అందించలేక పోతోంది. దీంతో జ్వరపీడితులు ప్రైవేట్ ఆస్పత్రుల బాట పట్టే పరిస్థితి. ఒక్కొక్క పేషెంట్ కి సుమారు రూ.50,000 నుంచి రూ.60 ,000 వరకు ఖర్చు అవుతోందని రోగులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి మరి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశామని ప్రభుత్వం ప్రచారం చేసు కోవడమే తప్ప, సక్రమంగా వైద్య సేవ లందిస్తే అప్పు చేసి మరీ ప్రైవేట్ వైద్య శాలలకు ఎందుకు వెళతామని బాధిత కుటుంబాల వారు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ లేదని, బ్లీచింగ్ చేయడం, డ్రైనేజ్ శుభ్రపరచడం, మురుగు నీటి నిల్వలను తొలగించడం వంటి పనులను సంబంధింత శాఖాధి కారులు చేయించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో పరిశుభ్రత లేక పోవడం వల్లే రోగాలు, జ్వరాలు వస్తు న్నాయని అంటున్నారు. ప్రభుత్వ అది . కారులు, సచివాలయ ఉద్యోగులు, విలేజ్ క్లినిక్‌లలో ఏం చేస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మరో నాలుగు రోజుల్లో గ్రామంలో చర్చి పండగ, తిరుణాల ఉన్నాయి. ఈ పండగకు దూరప్రాంతాల్లో ఉంటున్న ఇక్కడి గ్రామస్తుల బంధువులు వస్తారు. ఇక్కడికి వచ్చే వారికి కూడా జ్వరాలు తగిలే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా వైద్య శాఖాధికారుల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



'ఆడుదాం ఆంధ్ర'లో విజేత జూపూడి జట్టు

ప్రజాశక్తి-అమరావతి

ఆడదామా ఆంధ్ర లో భాగంగా అమరావతి మండలంలో శుక్రవారం శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్లో జూపూడి మరియు నరుకుల్లపాడు కబడ్డీ జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోటీలో జూపూడి జట్టు విజయం సాధించింది. విజేతలను రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు అభినందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో క్రీడల పండుగ జరుగుతుందని లక్షలాదిగా యువతి యువకుల ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఎంపిపి తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు.

క్రీడలతో ఆరోగ్యవంతమైన జీవితం

ప్రజాశక్తి - రెంటచింతల



క్రీడలు ప్రతి వ్యక్తిని ఆరోగ్యంగా మానసికంగా దఢంగా తయారు చేయడంతో పాటు భావోద్వేగ నైపుణ్యాలను పెం పొందించే అవకాశాలను అద్భుతంగా మెరుగుపరుస్తాయని నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణ అన్నారు. రానున్న 75వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఇంజనీర్లకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక జట్టు సభ్యులతో కలిసి ఆడడం వారికి సహకరించడం కమ్యూనికేట్ చేయడం వలన ఇతరుల మాటలు సూచనలు వినడం వలన కొత్త స్నేహితులను సంపాదించుకోవచ్చు అన్నారు తొలిరోజు షటిల్ పోటీలను ప్రారంభించారు. మొత్తం 120 మంది ఉద్యోగులను వివిధ బందాలుగా విభజించారు ఈ కార్యక్రమంలో ఈ ఈ నాగరాజు ఏడిఈ అహ్మదు జయశంకర్ గిరిబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టైల్‌పాండ్ ఈఈగా సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండలంలోని సత్రశాల వద్ద కష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఈఈ సివిల్ గా బీఎస్ సుబ్రహ్మణ్యమును నియమిస్తూ జెన్కో ఎండి చక్రధర బాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. విజయవాడ విద్యుత్ సౌధా నించి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రానికి చెందిన రమేష్ ఇన్‌ఛార్జిగా పనిచేశారు.

అత్యాచారానికి పాల్పడ్డ ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పల్నాడు జిల్లా బ్రాహ్మణపల్లి లో మైనర్ బాలికపై అత్యాచారం జరిపి న ఉపాధ్యాయునిపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని ఐద్వా పలనాడు జిల్లా కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐద్వా పల్నాడు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్ రంజాన్ బి, గుంటుపల్లి రజనిలు మాట్లాడుతూ అత్యాచారానికి గురైన బాలిక మెరుగైన వైద్యం అందించాలని, బాలికకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, బాలిక చదువులు, ఉద్యోగ బాధ్యతలు ప్రభుత్వమే తీసుకొని చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రకటన చేసిన వారిలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె ఉమశ్రీ ఉన్నారు.

మల్లవరంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మల్లవరంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 306 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎన్ కృష్ణారెడ్డి తెలిపారు షుగరు, బిపి,మూత్ర పరీక్షలు, డెంగీ, మలేరియా, కళ్లె పరీక్షలు నిర్వహించి మాత్రలు అందజేశారు కార్యక్రమంలో డిడిఒ మహాలక్ష్మి సర్పంచి నన్నే సాహెబ్ వైద్య సిబ్బంది డాక్టర్లు వెంకయ్య,సాగర్, రాణి పాల్గొన్నారు.

దళితుల ఆర్థిక, సామాజికాభ్యున్నతికి ఏం చేశారు?

జూలకంటి బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

వైసిపి అధికారంలోకి వచ్చాక ఎస్‌సి సబ్ ప్లాన్, కార్పొరేషన్ నిధులు వారికి ఖర్చు పెట్టారా, ఎస్‌సిలకు ఆర్థిక స్థితి గతులు మెరుగుపడేందుకు ఎటువంటి అవకాశం కల్పించకుండా వారి కోసం గొప్ప మేలు చేసినట్లు ముఖ్యమంత్రి మాట్లాడటం అత్యంత దారుణమైన విషయమని టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శించారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పేద, సామాన్య కుటుంబాలకు చెందిన దళిత వర్గాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక భూమిక వారిదేనని అన్నారు. వ్యవసాయ కూలీలుగా, ముఠా కూలీలుగా, చిన్నకారు రైతుల అభివృద్ధికి జగన్ ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించలేదన్నారు. ఆయా సామాజిక వర్గాలకు చెందిన పిల్లలు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కనీసం కార్పొరేషన్ల ద్వారా ఏమైనా రుణాలు అందించినా చిరువ్యాపారాలు చేసుకుని జీవనం సాగించే వారని అన్నారు. వారి అభ్యున్నతికి ఎటువంటి సహకారం అందించకుండా, తాత్కాలిక పథకాలతో వారిని మభ్య పెడుతున్న ప్రభుత్వం తీవ్ర ఆన్యాయం చేసిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల వారిని ఉన్నత విద్యకు దూరం చేసిందని విమర్శించారు. ఆయా సామాజిక వర్గాల వారిపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో వారి స్థితి, గతులు మారిపోవని చెప్పారు. అదే గొప్పపని అయినట్లు చెబుతుండటం కేవలం ఆయా సామాజిక వర్గాలను మభ్యపెట్టడమేనని అన్నారు. . దళిత సామాజిక వర్గాల వారు ఆయా అంశాలను గమనించాలని కోరారు.



గుంటూరులో కార్యాలయం ఎదుట లేఖలతో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు



మంగళగిరిలో అధికారులకు లేఖలు ఇస్తున్న దయా రమాదేవి తదితరులు

నోటీసులకు సమాధానంగా లేఖలు

ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద అంగన్వాడీల ఆందోళనలు - నోటీసులతో ప్రదర్శనలు - 39వ రోజుకు సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీల నిరవధిక సమ్మె 39వ రోజుకు చేరుకుంది. శుక్రవారం స్థానిక నల్లపాడు రోడ్డులోని సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం అంగన్‌వాడీలకు ఇచ్చిన షోకాజు నోటీసులకు సామూహికంగా అధికారులకు సమాధానం ఇచ్చారు. తొలుత చుట్టుగుంట సెంటర్ నుండి సిడిపిఒ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడుతూ షోకాజు నోటీసులను యూనియన్‌గా ఐక్యంగానే ఎదుర్కొంటామని చెప్పారు. సమ్మె చట్టబద్ధంగా చేస్తున్నామని, ప్రభుత్వం షోకాజు నోటీసులు ఇవ్వటం సరికాదని అన్నారు. దీనిపై అవసరమైతే న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ఐక్యతను దెబ్బతీయలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర తూర్పు, పశ్చిమ ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, అంగన్‌వాడీ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న వెంకాయమ్మ, టి.రాధ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

అధికారులు జారీ చేసిన షాకాజ్ నోటీసులకు ప్రతిగా అంతన్వాడీలు లేఖలతో సమాధానమిచ్చారు. ఈ మేరకు వ్యక్తిగత లేఖలను తీసుకుని ప్రదర్శనగా వెళ్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సామూహికంగా అందజేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం 39వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీలు స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని సమ్మె శిబిరం నుండి ఐడిసిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వరకూ ప్రదర్శన చేశారు. కార్యాలయం ఎదుట కొద్దిసేపు నిరసన అనంతరం ఐసిడిఎస్ అధికారులు ఇటీవల జారీ చేసిన షోకాజ్ నోటీసులకు సమాధానంగా లేఖలను ఇచ్చారు. షోకాజ్ నోటీసుల్లో పేర్కొన్న అంశాలతో తాము ఏకీభవించబోమని లేఖలో పేర్కొన్నారు. దీనిపై అవసరమైతే వ్యక్తిగతంగా సమాధానం ఇచ్చుకుంటామన్నారు. చట్ట ప్రకారమే సమ్మె చేస్తున్నామని తెలపడంతోపాటు అందుకు దారితీసిన పరిస్థితులను అధికారులకు వివరించి లేఖలను అందించారు.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే సమ్మెలో ఉన్న అంగన్వాడీలు మూడ్రోజులుగా విజయవాడలో నిరవధిక దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దళితులు, మహిళలు ఆత్మాభిమానంతో జీవనం సాగించాలని రాజ్యాంగంలో అంబేద్కర్ రాశారని, దీన్ని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. యూనియన్ ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు వి.దుర్గారావు మాట్లాడుతూ అంగన్వాడీల ఆగ్రహానికి గురైతే ప్రభుత్వాలే మారిపోతాయని హెచ్చరించారు. సిఐటి యు సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలనే ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. తొలుత అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి రమాదేవి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.కమలాకర్, డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, కరుణాకర్‌రావు, జె.బాలరాజు, యూనియన్ నాయకులు హేమలత, రుక్మిణి, తబిత, ఫాతిమా, జయ, సరస్వతి, రైతు సంఘం నాయకులు ఎం.ఫకీరయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.బాలాజీ, కె.ఉజ్వల్ పాల్గొన్నారు.





ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక విఎస్ఆర్ అండ్ ఎన్విఆర్ కళాశాల ఎదురు విజయవాడ తెనాలి రహదారి పక్కన సమ్మె శిబిరం కొనసాగింది. ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట లేఖలతో అంగన్వాడీలు ధర్నా చేసి సిడిపిఒ డాక్టర్ ఎం.సునీతకు వాటిని అందించారు. యూనియన్ జిల్లా నాయకులు ఎవిఎన్ కుమారి మాట్లాడారు. ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని, తమపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. వీరికి మద్దతుగా సిపిఎం మండల కార్యదర్శి కె.బాబూప్రసాద్ మాట్లాడారు. సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్‌వలి, అంగన్వాడీ నాయకులు పి.పావని, జయలక్ష్మి, సీత, రంగపుష్ప, అనురాధ, హసీనా బేగం, నాగమణి, శాంతకుమారి, జానకి, రాధిక, స్వప్న, హేమలత, అంజనీ, జ్యోతి, విజయలక్ష్మి, రాధాకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలంతా ప్రత్తిపాడులోని బస్టాండ్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడి నుండి సిడిపిఒ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. కార్యాలయం ఎదుట ధర్నా చేసి సిడిపిఒ సుజాతదేవికి లేఖలు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వం రకరకాల పద్ధతిలో బెదిరించి చివరిగా ఉద్యోగాలు తీసేస్తామని భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలన్నారు. హక్కులను పోరాటం ద్వారానే సాధించుకోవాలని అంబేద్కర్ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే అంగన్వాడీలు పోరాడుతున్నారనే విషయాన్ని సిఎం గుర్తించాలన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎంత బెదిరించినా అంగన్వాడీలు వెనక్కు తగ్గబోరని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలోనే తిప్పికొడతారని చెప్పారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ సమ్మె విరమించబోరని స్పష్టం చేశారు. సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రేమలత, ఎ.పద్మ, నాయకులు నగరాజకుమారి, సుభాషిని, శ్రీదేవి, శివ పార్వతి, ధనలక్ష్మి, శ్రీవాసవి, శశికళ, నవరత్నమని, విజయ, అనురాధ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా సంతకాల సేకరణ

ప్రజాశక్తి-గుంటూరు

న్యాయమైన డిమాండ్లపై గత 39 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు వివిధ ఉద్యోగ సంఘాలు సంఘీభావం తెలిపాయి. శుక్రవారం స్థానిక శంకర్ విలాస్ సెంటర్‌లో అంగన్‌వాడీలకు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ కో కన్వీనర్ ఎన్.సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అంగన్‌వాడీల డిమాండ్లను అంగీకరించాలని కోరారు. ప్రజలకు అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలను గుర్తించాలని, వారి పోరాటాన్ని అణచివేసే చర్యను విడనాడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసు మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి, బెదిరించే ప్రయత్నాలు చేయటం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల తరపున ఎం.సాంబశివరావు, వివికె.సురేష్, ఎం.రామకృష్ణ, పి.రాజశేఖర్, కె.అజయ్ కుమార్, ఎం.ఎ.చిష్టీ, కె.శ్రీనివాస్, ఎం.రాజేశ్వరరావు, పి.శ్రీదేవి, ఐ.వెంకట్రావు, కార్తీక్, డి.సైదులు పాల్గొన్నారు.



నేడు మందడంలో రాజధాని రైతుల సమావేశం

ప్రజాశక్తి - తుళ్లూరు

ఈనెల 25వ తేదీకి అమరావతి మహోద్యమం 1500వ రోజుకు చేరనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రైతులు శనివారం ఉదయం 9 గంటలకు రాజధాని ప్రాంతం మందడం రైతు దీక్షాశిబిరంలో సమావేశం కానున్నారు. ఉద్యమం 1500కు చేరనున్న నేపథ్యంలో ఆ రోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలో సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు. ఈ మేరకు అమరావతి రాజధాని రైతులు, మహిళలు, సమన్వయ కమిటీ, లీగల్, ఫైనాన్స్ సభ్యులు, దళిత, మైనార్టీ,మహిళా జెఎసి నాయకులు రైతు దీక్షా శిబిరం నిర్వాహకులు సమావేశానికి రావాలని అమరావతి సమన్వయ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చింది.



వ్యవసాయాధికారుల సంఘం డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

వ్యవసాయ అధికారుల సంఘం నూతన సంవత్సర ప్లాంట్ డాక్టర్ డైరీని, అలాగే క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీంద్రబాబు, బిందు, తుంపర సేద్యం పీడీ వజ్రశ్రీ, వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులు ఓ.శ్రీనివాస సునీల్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ కె.అన్నపూర్ణ, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



కేలండర్‌ను ఆవిష్కరించిన రామాంజనేయులు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

ప్రజాశక్తి రూపొందించిన 2024 కేలండర్‌ను టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.రామాంజనేయులు గుంటూరలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. పిఆర్ఒ శేషు, మణి టిడిపి పెదనందిపాడు మండల అధ్యక్షులు వి.సుబ్బారావు, నాయకులు ఎన్.నారాయణ. షేక్ షకీర్, బి.వేణుబాబు, ఎం.శౌరిబాబు, ప్రజాశక్తి సిబ్బంది కె.సుధీర్, విఎన్ శివయ్య పాల్గొన్నారు.

కొనసాగిన రాజేంద్ర ప్రసాద్ పాదయాత్ర

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పాదయాత్ర 8వ రోజుకు చేరుకుంది. శుక్రవారం కంచర్లపాలెంలో ప్రారంభమైన పాదయాత్ర ఆటోనగర్, సోమసుందర పాలెం మీదుగా తేలప్రోలు చేరుకుంది. ఇంటింటా తిరుగుతూ టిడిపి - జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు రాజేంద్ర ప్రసాద్ వివరించారు. మద్యం అమ్మకాలతో రూ.కోట్లు వెనకేసుకుంటున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, కంచర్లపాలెం గ్రామ అధ్యక్షులు బి.రమేష్, తెలుగు యువత అధ్యక్షులు సిహెచ్ భరత్, సిహెచ్ పెదబాబు, శాఖమూరి చిన్న పాల్గొన్నారు.



బాలశౌరిని కలిసిన బొర్రా అప్పారావు తదితరులు

ఎంపి బాలశౌరిని కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిని జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బొర్రా వెంకట అప్పారావు గుంటూరులో ఆయనను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జనసేన పార్టీలో పని చేయాలన్న బాలశౌరి నిర్ణయాన్ని స్వాగతించిన బొర్రా వెంకట అప్పారావు హర్షం వ్యక్తం చేశారు. ఎంపిని కలిసిన వారిలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిశెట్టి సాంబశివరావు,కాపు నాయకులు కొమ్మిశెట్టి అర్జునరావు కడియం అంకమ్మ రావులు ఉన్నారు.



కంది రైతులకు వారంలోపు నగదు జమ

ప్రజాశక్తి-నూజెండ్ల

రైతు భరోసా కేం ద్రాల ద్వారా ఈ-క్రాప్ నమోదు, ఈ-కేవైసి పూర్తి అయిన రైతుల నుండి మద్దతు ధరకు కందులు కొనుగోలు చేయునట్లు మండల ప్రత్యేకాధికారి బి.రవిబాబు అన్నారు. మండలంలోని రవ్వా రంలో గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా కులాల సర్వే, పారిశుద్ధ్య పనులు, స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, విలేజ్ క్లినిక్, జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణం,సైడ్ కాలు వలు నిర్మాణాలును, ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలను శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రామ సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పరిధిలోని పోలింగ్ బూతులుకు వెళ్లలేని వాళ్ళను గుర్తించి, ఓటర్ లిస్ట్ లో నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న బాలికల గృహాలను సందర్శించి, ఆయా బాలికలకు, తల్లిదండ్రులుకు ఐరన్ ఎక్కువగా లభించే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను తనిఖీ చేసి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆయుష్మాన్ భారత్ పీఎమ్ జన్ ఆరోగ్య యోజన కార్డ్స్ పంపిణీ చేశారు. అనంతరం రవ్వారంలో కంది పంటను పరిశీలించి, రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్బీకేల ద్వారా కందులు క్వింటా రూ. 9307 చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. కందులు విక్రయించిన రైతులకు వారంలోపు వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ సేవలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట



ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కల్యాణి హోటల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సేవలు శుక్రవారం కూడా నిర్విరామంగా కొనసాగాయి. అన్న క్యాంటీన్ ద్వారా ప్రత్తిపాటి పౌండేషన్ వారు పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కల్యాణి సెంటర్‌లో జరిగిన అన్న క్యాంటీన్ ద్వారా 618 మందికి భోజన సదుపాయం కల్పించారు. అన్న క్యాంటీన్ వద్ద టిడిపి నాయకులు, కార్య కర్తలు స్వచ్ఛందంగా సేవలను అందిచారు. కార్య క్రమంలో షేక్ కరీమ్,తూబాడు సుభాని షేక్ ఉమర్, షేక్ ఖాజా, టి. శ్రీనివాసరావు, జె.బుచ్చిబాబు పాల్గొన్నారు.

మార్పు కనపడేలా ఏకాగ్రతతో పనిచేయాలి

'గ్రామోదయం, నగరోదయం'పై సమీక్షలో పల్నాడు కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



జిల్లాలో వినూనత్నంగా చేపట్టిన గ్రామోదయం, నగరోదయం కార్య క్రమంలో మండల ప్రత్యేక అధికారులు గుర్తించిన పనులపై తగిన ఉత్తర్వులు జారీచేసి పనులు త్వరితగతిన పూర్త య్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ సం బంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయములోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల ప్రత్యేక అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటెషన్ ద్వారా వారు గుర్తించిన అంశాలను వివరించారు. కుల గణన ప్రక్రియ ఎలా జరుగు తుందని ఆన్‌లైన్ అప్‌డేషన్ వేగవంతం చేయాలని, వికలాంగ ఓటరు నమోదు, బంగారుతల్లి, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ పిఎం జన ఆరోగ్య యోజన వంటి, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలపై సమీక్షించారు. అదే విధంగా రానున్న ఎన్నికల దృష్ట్యా అవసరమైన పాఠశాలలో మౌలిక వసతులు, ర్యాంపులు వంటి పనులు (ఎయంయఫ్) పూర్తి చేయాలన్నారు. అంగన్ వాడీ వర్క విధులలో చేరే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఒపి పెంచాలని సూచించారు. గ్రామోదయం, నగరోదయం కార్య క్రమం ద్వారా మార్పు కనపడే విధంగా అధి కారులు ఏకాగ్రతతో పని చేయాలని ఆదేశించారు.

22న ఓటర్ల జాబితాను వెల్లడి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రత్యేక సారాంశ సవరణ-2024 పై అమరావతి నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి సూచనలను, సలహాలను పాటించి విధులు నిర్వహించడం జరుగు తుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందిని భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఫిబ్రవరి- 1 నుండి 10వ తేదీ లోగా పూర్తి చేయడం జరుగుతుందని, జనవరి 22న ఓటర్ల జాబితాను వెల్లడించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు ప్రతి పోలింగ్ స్టేషన్ లో,అవసరమైన ప్రధాన కూడళ్ళలో కూడా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. వినాయకం, నరస రావుపేట ఆర్డీఓ ఎం. శేషిరెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పగడ్బందీగా కులగణన సర్వే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పగడ్బందీగా పల్నాడు జిల్లాలో కుల గణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సూచించారు. శుక్ర వారం పట్టణం లోని 21 వార్డు, దాచేపల్లి పట్టణంలోని 9 వార్డుల్లో జరుగుతున్న కులగణనలపై సంబంధిత జిల్లా అధికారులతో, సచివాలయ సిబ్బం దితో మాటా ్లడారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కులగణన సర్వే సున్నితమైన అంశమని, అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకొని పారదర్శకంగా పూర్తి చేయాలని చెప్పారు. సర్వే ద్వారా కులాల వివరాలు, నివాసంలో ఎంతమంది ఉంటున్నారనేది సచివాలయ సిబ్బంది రూట్ మ్యాప్ ప్రకారం వివరాలు సేకరిస్తారన్నారు. అనంతరం బయో



మెట్రిక్ ద్వారా ఆ కుటుంబంలో ఇంటి పెద్ద అథెంటికేషన్ తీసుకుంటారని అన్నారు. ఈ నెల 28 నాటికి ఈ సర్వేను పూర్తి చేయాలని, అధి కారులకు సూచించారు. సర్వేలో స్పెషల్ ఆఫీసర్, తహ శీల్దార్, ఎంపీడీవో, కమిషనర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

'విదేశీ విద్య'కు అంబేద్కర్ పేరు మార్పు తగదు

ప్రజాశక్తి - వినుకొండ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యకు పథకానికి అంబేద్కర్ పేరు మార్చి దళితులను అవమానపరిచిన సీఎం జగన్ రెడ్డి అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దళితులను గౌరవిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టి రూ.10 లక్షల నుండి రూ.15 లక్షలు విదేశీ విద్యకు విధులు కేటాయించి పేద విదేశీ విద్య అందించారని, అటువంటి పథకానికి అంబేద్కర్ పేరు మార్చి జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టుకోవడం దళితులను అగౌరవపరచడమేనన్నారు. నాలుగేళ్ల వైసిపి పనుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులను జగన్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు విదేశాలకు పంపలేదు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. జగన్‌పై



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జివి ఆంజనేయులు

దాడి కేసులో నిందితుడు దళితుడు శ్రీనుకు ఐదేళ్లగా బెయిల్ రాకుండా సిఎం జగన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. శ్రీను బయటికి వస్తే అసలు సీను బయటపడుతుందని భయంతో జైల్లో ఉంచారని ఆరోపించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని తగిన విధంగా బ్రహ్మనాయుడు కి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.సమావేశంలో పారా లక్ష్మయ్య, లగడపాటి వెంకట్రావు, మానుకొండ ప్రసాద్, పల్లె మీసాల దాసయ్య తదితరులు ఉన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

టిడిపి ఎస్సీ సెల్ నాయకుల నిరసన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

దళితులకు అన్యాయం చేసిన జగన్మోహన్ రెడ్డిని దళితులంతా ఏకమై ఓడించాలని పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి బొజ్జా కాంతారావు పిలుపు నిచ్చారు. దళితులపై జరుగు తున్న దమన కాండకు నిరసనగా, ఐదేళ్ల నుండి జైల్లో మగ్గిపోతున్న జగన్‌పై దాడి కేసులో నిందితుడు శ్రీనుకు మద్దతుగా సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి ఎస్సీ సెల్ నాయకులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం పాలాభి షేకం చేశారు. పట్టణ నాయకులు మాజీ కౌన్సిలర్ బలిజేపల్లి సురేష్‌కుమార్ మాట్లాడుతూ దళి తులపై జరుగు తున్న దాడులను ఖండించారు. విజయవాడలో స్వరాజ్ మైదానంలో నిర్వహిస్తున్న అం బేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వ్యతి రేకించాలని పిలుపు నిచ్చారు. అనంతరం పల్నాడు జిల్లా ఎస్సి సెల్ ఉపా ధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం,సత్తెనపల్లి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు న్యాయవాది బొక్కా సంగీతరావు,టిడిపి నేత జంగాల శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ నాయకులు సిహెచ్ చంటి బాబు, ముప్పాళ్ల ఎస్సి సెల్ అధ్యక్షులు కె.జార్జి, సిహెచ్ గిప్సన్, బి.నాగరాజు, బి.ఏలియా పాల్గొన్నారు.

టిడిపిలో పల కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని కొత్త జెడ్డవారిపాలెంలోని 70 కుటుంబాలు శుక్రవారం టిడిపిలో చేరాయి. డాక్టర్ పారా లక్ష్మయ్య ఆధ్వర్యంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జివి ఆంజనేయులు సమక్షంలో వారు ఆ పార్టీలో చేరారు. నియోజకవర్గ పరిశీలకులు ఎం. శివప్రసాద్,శావల్యాపురం జడ్పిటిసి పి.హైమావతి మండల పార్టీ అధ్యక్షుడు ఎం.మురళీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న తెలుగు రైతు కమిటీ నాయకులు


'డ్యాన్సులు కాదు రైతు గోడు పట్టించుకోండి'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మంత్రి అంబటి రాంబాబు డాన్సులు వేయటం మాని రైతుల గోడు పట్టించుకోవాలని రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు విమ ర్శించారు. సత్తెనపల్లి టిడిపి ప్రజావేదికలో శుక్రవారం. విలేకరులతో మాట్లాడుతూ మిర్చి పంటలు అధిక వర్షాలు కారణంగా మిర్చి పంటలు దెబ్బ తిన్నాయని, నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫల మైందని అన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతు న్నాయని, సాగర్ నీళ్లను వదిలినా కూడా ఆయకట్టు చివరి భూములకు నీరందడం లేదని, ఆయకట్టుకు సాగు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జల వనరుల శాఖ మంత్రి 'సంక్రాంతి సంబరాలు' పేరుతో డాన్స్, లాటరీ టికెట్లు అమ్ముకుంటూ చిందులు వేస్తూ , నియోజకవర్గంలో రైతులు సమస్యలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఆర్.నానయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి కె.వెంక టేశ్వర్లు, మండల రైతు అధ్యక్షుడు బి.నరసింహారావు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్, ఎంఇఎఫ్, ఎంఎస్‌పి నూతన కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి-అమరావతి



మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్య క్షుడిగా పేరు పోగు వెంకటస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అద్దంకి బాబు నియామకపత్రం అందించారు. అనంతరం ఎంఈఎఫ్ మండ లాధ్యక్షుడుగా కారసాల కోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడుగా చిలకా బోడిగా,ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మరో ఆరుగురిని ఎన్నుకున్నారు. మండల ఎంఎస్‌పి అధ్యక్షుడిగా అత్తోట భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అనారోగ్య పీడితుల్లో మహిళలే అధికం


మాట్లాడుతున్న డాక్టర్ భాను ప్రసాద్ గద్దె

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మోడ్రన్ డిసీజెస్ ఆర్ ద డ్రగ్స్ ఓన్లీ ఛాయిస్ ఆన్ ఇన్ట్రొడక్షన్ టు కాంప్లిమెంటరీ స్ట్రాటజీస్ అనే అంశంపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల, సైన్స్ కళాశాలలోని జువాలజీ అండ్ ఆక్వా కల్చర్ విభాగాలు ప్రత్యేక సదస్సును శుక్రవారం నిర్వహించాయి. కార్యక్రమానికి ఒఎస్‌డి ప్రొఫెసర్ కె.సునీత అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా అమెరికాలోని లాంగ్ బీచ్ కెమిస్ట్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ భాను ప్రసాద్ గద్దె హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికించిన కరోనా వంటి మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ వారు వాడుతున్న ఔషధాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కరోనా వల్ల ప్రపంచమంతా అనేక ఇబ్బందులను ఎదుర్కొందని, కరోనాను నియంత్రించిన క్రమంలో ప్రతి ఒక్కరి స్ఫూర్తి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. కరోనా తర్వాత ఆయా బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి సలహాలిచ్చారు. డయాబెటిక్, గుండె సంబంధిత అనారోగ్య సమస్యలున్నవారు కాంప్లిమెంటరీ మెడిటేషన్ ద్వారా లబ్ధి పొందే విధానాన్ని వివరించారు. మరొక వక్తగా పాల్గొన్న అమెరికాకు చెందిన గద్దె ప్రసూతి మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువ శాతం అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్ మూర్తి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రమీళారాణి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గంగాధరరావు, పీజీ పరీక్షల కో-ఆర్డినేటర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న అభిమానులు

వరుణ్‌తేజ్ పుట్టిన రోజు సందర్భంగా మెగా అభిమానుల రక్తదానం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సినీనటుడు వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో అభిమానులు శుక్రవారం రెడ్‌క్రాస్ సంస్థలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల హరి మాట్లాడుతూ వరుణ్ తేజ్ సినీరంగం ప్రవేశం వెనుక మెగాఫ్యామిలీ అండదండలున్నా తనకు మాత్రమే సొంతమైన నటనతో సినీపరిశ్రమలో ప్రత్యేక స్థానం పొందారని కొనియాడారు. అతి తక్కువ సినిమాల్లోనే నటించినా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో వరుణ్‌తేజ్ చోటు సంపాదించుకున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దష్ట్యా యువత రాజకీయంగా చైతన్యం కావాలని అన్నారు. రాజకీయాలకు మనం దూరంగా ఉన్నా మన జీవితాలను రాజకీయాలు ప్రభావితం చేస్తూనే ఉంటాయన్నారు. సినీపరిశ్రమలో నటులందరూ ఎంతో సఖ్యతగా ఉంటారని, అభిమానులు సైతం క్షేత్రస్థాయిలో కలిసిమెలిసి ఉండాలని కోరారు. రక్తదానం చేసిన సయ్యద్ షర్ఫుద్దీన్, సోమి ఉదయ్ కుమార్, నండూరి స్వామిలను అభినందించారు. కార్యక్రమంలో కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు ఎస్.శంకరరావు, వి.సుబ్బారావు, జి.రోశయ్య, తేజ, సాయి పాల్గొన్నారు.

అన్ని నియోజకవర్గాల్లో పోటీ

సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : రానున్న ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు అన్నారు. కాజాలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురు, శుక్రవారాల్లో నిర్వహించారు. సమావేశాలకు ఆ పార్టీ రాయలసీమ జిల్లాల కో-ఆర్డినేటర్ పాండురంగ యాదవ్ అధ్యక్షత వహించారు. పాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లో కార్యాచరణ చేపడతామని, పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. సమావేశంలో మహిళ అధ్యక్షులు డాక్టర్ జాలది విజయ, నాయకులు కె.గురవయ్య, వి.తేజోవతి, జి.శ్రీనివాస్, ముస్తఫా, కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం వెంకటేశ్వర్లు

ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణం ఏమైంది?

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణం ఏమైందని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరరావు అధికారులను ప్రశ్నించారు. బుర్రిపాలెం రోడ్డు నుంచి టూటౌన్ పోలీస్ స్టేషన్ వరకూ ప్రతిపాదించిన ఇన్నర్ రింగ్‌రోడ్డులో అతికొద్ది ప్రాంతంలో మట్టిరోడ్డు వేసి వదిలేసిన పరిస్థితులను శుక్రవారం సంఘం బృందం పరిశీలించింది. శివకోటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో పాలయాద్రి కాల్వ వెంబడి బుర్రిపాలెం రోడ్డు నుంచి పట్టణ టూటౌన్ పోలీస్ స్టేషన్ వరకూ ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి 14వ ఆర్థిక సంఘం నిధుల్లో ప్రతిపాదించారని, యానాది కాలని నుంచి బుర్రిపాలెం రోడ్డు వరకూ గ్రావెల్ రోడ్డు వేసి వదిలేశారన్నారు. ఐదారేళ్లుగా అధికారులు స్పందించలేదని, నిధులు వెనక్కుమళ్లినా పట్టించుకోని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు పూర్తి చేస్తామని చెప్పిన అధికారులు ఆ దిశగా అడుగులు వేయటం లేదని విమర్శించారు. పట్టణంలో ట్రాఫిక్‌ను మళ్లించేందుకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరమని, అధికారుల జాప్యం కారణంగా కొన్నిచోట్ల రోడ్డుకు ప్రతిపాదించిన ప్రాంతం ఆక్రమణకు గురవుతోందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్.కమల్‌కుమార్, వి.పేరిరెడ్డి, డివిఎల్ సోమయ్యశాస్త్రి, ఆర్ఎస్ శంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, కె.అబ్రహాంలింకన్, ఆర్.శివకృష్ణ, సిహెచ్ శివరామయ్య పాల్గొన్నారు.


రింగ్‌రోడ్డు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సంఘం బృందం

రజకుల్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని 21 నుండి పాదయాత్ర

ప్రజాశక్తి-గుంటూరు

రజకుల్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని తిరుపతి నుండి విజయవాడ వరకూ ఈనెల 21వ తేదీ నుండి మహాపాదయాత్ర చేపట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను చుట్టుగుంటలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ 18 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొన్నిచోట్ల ఎస్సీలుగా మరికొన్ని చోట్ల ఎస్టీలుగా కొనసాగుతున్నారని అన్నారు. గతంలో ఎన్టీ రామారావు ఎస్సీలుగా చేర్చాలని తీర్మానం చేశారని, తర్వాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్టీ జాబితాలో చర్చటానికి హామీ ఇచ్చారని చెప్పారు. 2018 ఏలూరు బిసి గర్జనలోనూ జగన్మోహన్‌రెడ్డి కొన్ని కులాలు ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చమని అడుతున్నారని, వారి జీవన స్థితిగతులను అధ్యయనం చేసి, అర్హులను ఆ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చినా, ఇంత వరకూ మాకు ఉన్న త్రిసభ్య కమిటీని కూడా పునరుద్ధరించలేదని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నేషనల్ ధోబి మహాసంఘం జాతీయ అధ్యక్షులు ఎ.నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కె.క్రాంతికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీనివాస్, పూర్ణచంద్ర పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేసన శంకరరావు తదితరులు

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు పడవల మహేష్ సంయుక్త సహకారంతో మంగళగిరి పట్టణంలోని 31 మంది చిరువ్యాపారులకు చేయూత నందించారు. రత్నాల చెరువు పెద్ద రామాలయం వద్ద 21, 22వ వార్డులకు చెందిన 12 మందికి తోపుడు బళ్లు, 10 మందికి టిఫిన్ బళ్లు, 8 మందికి ఫ్లాట్ ఫామ్ రిక్షాలు, ఒక్కరికి ఇస్త్రీ బండిని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలోని బడుగు బలహీనవర్గాల ప్రజలందరికీ చేయూతనందిస్తున్నారని చెప్పారు. తమకాళ్ల మీద తాము నిలబడుతూ ఉపాధి పొందుతున్న బడుగుజీవులకు తోడ్పాటు అందించాలని నిర్ణయించుకున్న నారా లోకేష్ సొంత నిధులతో వివిధ రకాల విలువైన బండ్లను చేయించి అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.జానకిదేవి, పి.శ్రీనివాసరావు, డి.రాజు, జి.దుర్గారావు, జి.ధనుంజయరావు, జె.కిరణ్ చంద్, కె.అంకమ్మరావు, షేక్ సుభాని పాల్గొన్నారు.




పండ్లు పంపిణీ చేస్తున్న వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు, ప్రసూతి విభాగంలో మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు కె.చిన్ని కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేమారెడ్డి జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ట్రస్టు సభ్యులు కె.వెంకట సత్యనారాయణరెడ్డి, టి.లక్ష్మారెడ్డి విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్ విజయభాస్కరరెడ్డి, సభ్యులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.వెంకట కృష్ణారెడ్డి, డి.సాంబిరెడ్డి, జి.బాలకృష్ణారెడ్డి, బాలకోటిరెడ్డి పాల్గొన్నారు.



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

మండల పరిధిలోని తక్కెళ్లపాడుకు చెందిన పలువురు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి నరేంద్ర టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు.



ఇళ్ల మధ్య నీటి నిల్వలతో అనర్థాలు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని నాజర్ పేట, చంద్రబాబు నాయుడు కాలనీలో మలేరియా సిబ్బంది శుక్రవారం ఫ్రైడే డ్రై డే ర్యాలీ చేశారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ నీటి నిల్వల వల్ల కలిగే అనర్థాలను వివరించారు పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్ మాట్లాడుతూ నీటి నిల్వలలో దోమలు గుడ్లు పెట్టి, అవి దోమలుగా మారడానికి ఎనిమిది నుంచి పది రోజులు పడుతుందని, కనుక ప్రజలందరూ వారంలో కనీసం రెండు సార్లు ఇంటి ఆవరణలో నీటి నిల్వలను తొలగించాలన్నారు. దోమలతో మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్ గున్యా, మెదడువాపు, జికావైరస్ వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపిస్తాయని వివరించారు. జ్వరపీడితులు సమీపంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జ్వరం నిర్ధారణ పరీక్షలు చేయించుకుని, మందులు ఉచితంగా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎ.బాలచంద్ర మౌళి, డి.శ్రీనివాసరావు, బి.నాగమల్లేశ్వరరావు, డి.మల్లేశ్వర రావు, షేక్ నవీద్, షేక్ రషీద్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి : పట్టణంలోని డోలాస్‌నగర్, ప్రకాష్‌నగర్, పోలకంపాడు, నులకపేట ప్రాంతంలో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ కె.సత్యనారాయణ, ఎఇ షణ్ముఖరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన జారీ చేశారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

ఆర్థిక ప్రగతిలో ఎల్ఐసి ముఖ్యభూమిక

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో 1956లో 245 ప్రైవేటు బీమా కంపెనీల విలీనం ద్వారా ఏర్పడి ఎల్ఐసి ఆనాటి నుండి దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ బీమా మార్కెట్లో తిరుగులేని శక్తిగా ఎదిగిందని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి వివికె.సురేష్ అన్నారు. జాతీయకరణ దినోత్సవం సందర్భంగా స్థానిక అరండల్‌పేటలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 23 ఏళ్ల నుండి 25 బీమా కంపెనీలతో వ్యాపార పోటీలో ఉన్న ఎల్ఐసి నేడు రూ.45.4 లక్షల కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యున్నత ఆర్థిక శక్తిగా ఎదిగిందని అన్నారు. వివిధ రంగాలకు కోట్లాది రూపాయాల పెట్టుబడుల్ని ఎల్ఐసి సమకూరుస్తున్న నేపథ్యంలో పేదరికం, నిరుద్యోగం, అసమానతలు వంటి పలు సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎల్ఐసి మరింత శక్తివంతం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమానికి జె.రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా అన్ని సవాళ్లను అధిగమించి ప్రభుత్వ రంగ ఎల్ఐసిని కాపాడుకుంటామని అధికారులు, ఉద్యోగులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. గుంటూరులోని మూడు ఎల్ఐసి కార్యాలయాల వద్ద జరిగిన పలు కార్యక్రమాల్లో జి.శివరామకృష్ణరావు, ఐ.వెంకట్రావు, డి.సైదులు, ఎస్.సుధారాణి, పి.ఆర్.రాజశేఖర్, కె.సీతారామాంజనేయులు, సిహెచ్.మధుబాల, ఎ.ఉషాబాల, పి.శ్రీదేవి పాల్గొన్నారు.

మోకాళ్లపై ఉపాధ్యాయుల నిరసన

బకాయిల విడుదల, పిఆర్‌సి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి, తెనాలి

పెండింగ్లో ఉన్న అన్ని ఆర్థిక బకాయిలు చెల్లించాలని, పిఆర్‌సి ఐఆర్ 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎఎస్ కుసుమకుమారి, జిల్లా కార్యదర్శులు యు.రాజశేఖర్, ఆంజనేయులు, ఎ.శ్రీనివాసరావు, సిహెచ్ సత్య శివనాగేశ్వరరావు, సుబ్బారావు, టి.భాస్కరరావు, ఎన్.ధనలక్ష్మి పాల్గొన్నారు.

తెనాలి పట్టణంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత మోకాళ్లపై నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని కొద్దిసేపు, అనంతరం క్యాండిల్స్ వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎన్ఎల్ఎస్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం బకాయి పడిన రూ.17 వేల కోట్లు వెంటనే చెల్లించాలని, 12వ పీఆర్సీ విధివిధానాలను తక్షణమే రూపొందించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎమ్‌డి గయానుద్దొలా, కార్యదర్శి కె.సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిలర్ బసవేశ్వరరావు, కె.కామాక్షి, టి.సౌజన్య, డి.ప్రదీప్‌చంద్ర, రాంబాబు, ప్రసన్నత్, హుస్సేన్, కేదార్నాథ్ ఉపాధ్యాయులు, కాలేషావలి, ఎంవి ప్రసాద్‌రెడ్డి, ఎస్.కె అహ్మద్ ఉద్యోగులు పాల్గొన్నారు.





తెనాలిలో మోకాళ్లపై నిరసనలో ఉపాధ్యాయులు.. మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉపాధ్యాయుల నిరసనలో మాట్లాడుతున్న కుసుమ కుమారి

రిపబ్లిక్ డే పరేడ్‌కు విజ్ఞాన్స్ ఎన్‌సిసి క్యాడెట్ ఎంపిక



ప్రజాశక్తి - గుంటూరు

న్యూఢిల్లీలో ఈనెల 26న నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్‌కు చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోఇన్ఫర్మాటిక్స్ విభాగం రెండో సంవత్సరం చదువుతున్న ఎన్‌సిసి క్యాడెట్ నాగసంహిత చౌదరి ఎంపికైనట్లు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. పరేడ్‌లో భాగంగా కర్తవ్య పాత్ విభాగంలో నాగ సంహిత చౌదరి పాల్గొంటారని తెలిపారు. తమ వర్సిటీకి చెందిన ఎన్‌సిసి క్యాడెట్లు కొన్నేళ్ల నుండి రిపబ్లిక్‌డే పరేడ్‌కు వరుసగా ఎంపికవుతున్నారని, ఇది తమకు గర్వకారణమని చెప్పారు. నాగసంహిత చౌదరిను విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య, వీసీతోపాటు రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్‌సిసి సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

ఎంఇఒల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు


రవికాంత్, సుబ్బారావు

గుంటూరు జిల్లా మండల విద్యాశాఖ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ మేరకు సంఘం ఎన్నికలు శుక్రవారం స్థానిక పాఠశాల విద్య ఆర్‌జెడి కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గౌరవాధ్యక్షులుగా దుగ్గిరాల ఎంఇఒ-2 కె.లక్ష్మీనారాయణ, అధ్యక్షులుగా ఫిరంగిపురం ఎంఇఒ-2 సిహెచ్.రవికాంత్, ప్రధాన కార్యదర్శిగా చేబ్రోలు ఎంఇఒ-2 రాయల సుబ్బారావు, ట్రెజరర్‌గా మేడికొండూరు ఎంఇఒ-2 అబ్దుల్ అలీం, మహిళా కార్యదర్శిగా ప్రత్తిపాడు ఎంఇఒ-1 సిహెచ్.రమాదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మంగళగిరి ఎంఇఒ-2 ఎన్.బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పశు అంబులెన్స్‌లు ప్రతి గ్రామాన్నీ సందర్శించాలి


సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

- ఈ-క్రాప్ బుకింగ్ 15వ తేదీకి పూర్తవ్వాలి
- కౌల్దార్లకు రుణాలివ్వండి
- జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని పశు అంబులెన్స్‌లు ప్రతి గ్రామాన్ని సందర్శించి పశుపోషణ, వ్యాక్సినేషన్, వ్యాధుల నివారణపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు షెడ్యూల్ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన పశు అంబులెన్స్‌లు ఫిబ్రవరి నెలలో గ్రామాలను సందర్శించే తేదీల షెడ్యూల్ వెంటనే అందించాలని, ప్రతి ఆర్‌బికెలోనూ పశు అంబులెన్స్ గ్రామానికి వచ్చే తేదీ వివరాలను రైతులకు తెలియచేయాలన్నారు. రబీకి సంబంధించి ఈ-క్రాప్ బుకింగ్ ఫిబ్రవరి 15వ తేది నాటికి పూర్తి చేసి, 28వ తేదీ వరకు సోషల్ ఆడిట్ నిమిత్తం వివరాలను ఆర్‌బికెలలో ప్రదర్శించాలని, మార్చి 4వ తేదీలోపు అభ్యంతరాలను పరిష్కరించి తుది జాబితాను మార్చి 6వ తేదీ నాటికి ప్రచురించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కౌలు రైతులకు పంట రుణాలు బ్యాంకర్లు విరివిగా అందించేలా లీడ్ బ్యాంక్ మేనేజరు, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రబీకి సంబంధించి అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచామని, జిల్లాలో మంజూరు చేసిన స్పింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించేలా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లాకు సంబంధించి నాబార్డు పొటన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారుల నూతన సంవత్సర కేలండరు, డైరీలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ అధికారి రవీందర్, ఏపీఎంఐపీ పీడీ వజ్రశ్రీ, ఇరిగేషన్ ఎస్‌ఈ ఉమామహేశ్వరరావు, ఏపీసీఎన్ఎఫ్ పీడీ రాజకుమారి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు లక్ష్మీ, లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

30న జెడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

ప్రజాశక్తి-గుంటూరు

జెడ్పీ స్థాయి సంఘ సమావేశాలు ఈనెల 30న ఉదయం 10 గంటల నుండి జెడ్పీ కార్యాలయంలో జరుగుతాయని జెడ్పీ సిఇఒ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థాయి సంఘాల సభ్యులు, అధికారులు సమావేశాలకు హాజరు కావాలని కోరారు.

19 నుంచి జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు

ప్రజాశక్తి - తెనాలి


వివరాలు వెల్లడిస్తున్న నిర్వాహకులు

పట్టణానికి చెందిన పట్టణ రంగస్థల కళాకారుల సంఘం, ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్ థియేటర్ సంయుక్త ఆధ్వర్యంలో వచ్చే నెల 19 నుంచి వైయస్సార్ కళాపరిషత్ జాతీయ స్థాయి ఆహ్వాన నాటక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయా సంస్థల ప్రతినిధులు గరికపాటి సుబ్బారావు, ఆరాధ్యుల కన్నా శుక్రవారం వెల్లడించారు. ఈ మేరకు స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమాల్లో తొలి రోజున అంటే ఫిబ్రవరి 19న ఎఫ్డిసి ఛైర్మన్ పోసాని కృష్ణమురళి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, వైయస్సార్ లైఫ్ టైం అచీవ్మెంట్ పురస్కారాన్ని ప్రదానం చేస్తారని చెప్పారు. నాలుగు రోజులపాటు నిర్వహించే పోటీల్లో ప్రదర్శనలు, బహుమతులు తదితర వివరాలను కూడా వెల్లడించారు. పౌరాణిక నాటక సంస్థగా గుర్తింపు పొందిన సురభి ఆధ్వర్యంలో 21న సాయంత్రం 6 గంటలకు మాయాబజార్ నాటక ప్రదర్శన ఉంటుందన్నారు.